క్లుప్తంగా

సీఐకి గ్యాలంటరీ అవార్డు

వెంకటాపురం(కె): వెంకటాపురం సీఐ బండారి కుమార్‌తో పాటు గతంలో ఇక్కడ సీఐగా విధులు నిర్వర్తించిన సీఐ శివప్రసాద్‌కు గ్యాలంటరీ అవార్డులు వరించాయి. ఏజెన్సీ మండలమైన వెంకటాపురం(కె)లో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు స్వతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఈ అవార్డుకు ఎంపిక చేశారు.

రోడ్ల మరమ్మతుకు నిధులు ఇవ్వాలి



కన్నాయిగూడెం: మండలంలో ఇటీవల కురిసిన వర్షాలకు ధ్వంసమైన రోడ్లకు మరమ్మతులు చేసేందుకు నిధులు మంజూరు చేయాలని స్థానిక ఎమ్మెల్యే సీతక్కను కాంగ్రెస్ పార్టీ మండల ఇన్‌చార్జ్ జాడి రాంబాబు కోరారు. ఈ మేరకు సోమవారం హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో కలిసి వినతిపత్రం అందించారు. వర్షాలతో పాటు గోదావరి ఉధృతితో రోడ్లు, పంటపొలాలు పూర్తిగా కొట్టుకుపోయాయని తెలిపినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వంతో మాట్లాడి నిధులు మంజూరు చేయించాలని కోరారు. దీంతో ఎమ్మెల్యే సీతక్క సానుకూలంగా స్పందించారని తెలిపారు.

వాహనాల తనిఖీ..



వాజేడు: మండలంలోని మండపాక జాతీయ రహదారిపై స్థానిక ఎస్సై వెంకటేశ్వర్‌రావు సోమవారం వాహనాలను తనిఖీ చేశారు. వచ్చిపోయే ప్రతీ వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రయాణికుల వివరాలను అడిగి తెలుసుకోవడంతో పాటు అనుమానితంగా కనిపించిన వారిని ప్రశ్నించి వదిలేశారు. కొత్త వ్యక్తులు అనుమానితంగా కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.



వెంకటపురం(కె): మండలంలోని కొత్త వ్యక్తులు అనుమానితంగా కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని స్థానిక ఎస్సై అశోక్ సూచించారు. ఈ మేరకు మండలంలోని చొక్కాల ప్రధాన రహదారిపై సోమవారం వాహన తనిఖీలు చేపట్టారు. భద్రాచలం, పేరూరు, ఛత్తీస్‌గఢ్, ప్రాంతాల నుంచి వచ్చిపోయే వాహనాలను క్షుణంగా తనిఖీ చేశారు. కొత్త వ్యక్తులు అనుమానితంగా కనిపిస్తే వాహనాల్లో ఎక్కించొద్దని సూచించారు.

కుర్చీల వితరణ



ఏటూరునాగారం: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు నూతనంగా క్రమబద్ధీకరింపబడిన అధ్యాపకులు రూ.30వేల విలువ చేసే కుర్చీలు అందజేసినట్లు ప్రిన్సిపాల్ భగవద్గీత సోమవారం పేర్కొన్నారు. జూనియర్ కళాశాలకు లెక్చరర్లు 12 కుర్చీలు, ఒక ప్రిన్సిపాల్ రివేలింగ్‌చేయిర్‌ను అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

'డబుల్' ఇళ్లు ఇవ్వాలి



మంగపేట: మండలంలోని అకినేపల్లిమల్లారంలో గోదావరి వరద ముంపునకు గురైన బాధితులకు ప్రభుత్వం డబుల్ బెడ్రూం ఇళ్లు మంజూరు చేయాలని ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు రాజమల్ల సుకుమార్ కోరారు. ఈ మేరకు జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వేణుగోపాల్‌కు సోమవారం వినతిపత్రం అందించారు. అకినేపల్లిమల్లారం గ్రామం గోదావరి ఒడ్డున లోతట్టు ప్రాంతంలో ఉండటంతో ప్రతీ సంవత్సరం ముంపునకు గురవుతుందన్నారు. ముంపునకు గురవ్వుతున్న ప్రాంతాన్ని ఎత్తైన ప్రదేశానికి తరలిస్తామని అప్పటి కలెక్టర్ హామీ ఇచ్చినట్లు తెలిపారు. విషయంపై స్పందించి గ్రామంలోని బాధిత కుటుంబాలను ఎత్తైన ప్రదేశానికి తరలించి డబుల్ బెడ్రూం ఇళ్లు కట్టించి ఇవ్వాలని కోరారు.

'కుష్టు'పై శిక్షణ

మంగపేట: మండలంలోని బ్రాహ్మణపల్లి పీహెచ్‌సీలో వైద్యాధికారి కారం నిఖిల్‌కుమార్ ఆధ్వర్యంలో ఆశా కార్యకర్తలకు లెప్రసీ(కుష్టు) వ్యాధి లక్షణాలపై సోమవారం శిక్షణ కల్పించారు. ఈ సందర్భంగా హెల్త్ ఎడ్యుకేటర్ జయశ్రీ ఆశా కార్యకర్తలకు కుష్టు వ్యాధి లక్షణాలపై అవగాహన కల్పించారు. చర్మంపై తెల్లని మచ్చలు ఏర్పడి స్పర్శ తగ్గిపోవడం తదితర లక్షణాలు ఉంటాయన్నారు.

ప్రతీ ఇంటిపై జాతీయ జెండా ఎగరాలి

- ర్యాలీ చేపట్టిన సీఆర్‌పీఎఫ్ పోలీసులు
- ఇంటింటికీ జాతీయ జెండాల పంపిణీ
- ముగిసిన హర్ ఘర్ తిరంగ్ కార్యక్రమం



ములుగు రూరల్ : జాతీయ జెండాలతో ర్యాలీ నిర్వహించిన సీఆర్‌పీఎఫ్ పోలీసులు

ఏటూరునాగారం: ప్రతీ ఇంటిపై జాతీయ జెండా ఎగరాలని సీఆర్‌పీఎఫ్ 39 బెటాలియన్ కమాండెంట్ వృశాలి, ఎస్సై గుర్రం కృష్ణప్రసాద్ అన్నారు. హర్ ఘర్ తిరంగ్ కార్యక్రమంలో భాగంగా సోమవారం మండల కేంద్రంలోని గృహిణులకు జాతీయ జెండాలు పంపిణీ చేశారు. ప్రధాన కూడళ్లలో జాతీయ జెండాలను ఏర్పాటు చేశారు. అనంతరం బైక్‌లకు జెండాలను అమర్చుకొని స్థానిక పోలీస్‌స్టేషన్ వరకు ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో సీఆర్‌పీఎఫ్, సివిల్ పోలీసులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని 12 గ్రామ పంచాయతీల పరిధిలోని సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు ఇంటింటికి జాతీయ జెండాలను పంపిణీ చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు పల్లెల్లో హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని సోమవారం చేపట్టారు. చిన్నారులు జాతీయ జెండాలతో వీధుల్లో తిరుగుతూ సంతోషంగా గడిపారు. దీంతో పల్లెల్లో జాతీయ జెండాలు రెపరెపలాడాయి.

ములుగు రూరల్: మండలంలోని ఇంచర్ల గ్రామంలో హర్ ఘర్ తిరంగ్ కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు సీఆర్‌పీఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ రూడి వర్గీస్ ఆధ్వర్యంలో జాతీయ జెండాలతో ర్యాలీ చేపట్టారు. సర్పంచ్ మోరె రాజయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

వెంకటాపురం(కె) : మండల కేంద్రంలో సివిల్, సీఆర్‌పీఎఫ్ పోలీసులు సోమవారం ర్యాలీ చేపట్టారు. హర్ ఘర్ తిరంగ్ కార్యక్రమంలో భాగంగా స్థానిక పోలీస్‌స్టేషన్ నుంచి అంబేడ్కర్ సెంటర్ వరకు జాతీయ జెండాలతో ర్యాలీ నిర్వహించి భారత్ మాతాకి జై అంటూ నినాదాలు చేశారు. స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాలను ఆవిష్కరించాలని పలు దుకాణాల యజమానులకు సూచించారు. ఎస్సై రామచంద్రు నాయక్, తదితరులు ఉన్నారు.



వెంకటాపురం(కె)లో..



ఏటూరునాగారంలో..



వెంకటాపురం(ఎం)లో..

వెంకటాపురం(ఎం): ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు జవహర్‌లాల్ పిలుపునిచ్చారు . హర్ ఘర్ తిరంగ్ కార్యక్రమంలో భాగంగా సోమవారం మండలంలోని లక్ష్మీదేవిపేట, బూర్గుపేట గ్రామాల్లో బైక్ ర్యాలీ చేపట్టారు. ఆయా గ్రామాల్లోని ప్రజలకు జాతీయ జెండాలు అందించారు. స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరవేసి జాతీయ భావాన్ని చాటాలన్నారు. ప్రతిఒక్కరూ దేశభక్తిని చాటాలని, ప్రతీ ఇంటిపై జాతీయా జెండాలు ఆవిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కార్పోతుల యాదగిరిగౌడ్, యువ మోర్చా మండల అధ్యక్షుడు గంగుల రాజకుమార్, మండల ప్రధాన కార్యదర్శి గూడెపు సంతోష్ ,కాసర్ల సురేష్ శరత్, ప్రేమ్‌సింగ్, సోనాసింగ్, బెల్లంకొండ వినోద్, పత్తి నాగేశ్వరరావు, కొత్త వీరస్వామి, ధరమ్‌సింగ్, సాంబయ్య ,భరత్, శ్రీధర్, భద్రయ్య, నరేష్, రవి, వీరేందర్, సురేష్, తిరుపతి, గోవర్ధన్, ప్రవీణ్, రవీందర్‌రెడ్డి, సంతోష్, సుమన్ రావు తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు చేయూతనిచ్చిన 'సేవ్ ద లైఫ్'



ఏటూరునాగారం : బాధితులకు బట్టలు అందజేస్తున్న సేవ్ ద లైఫ్ సభ్యులు



ఎస్ఎస్ తాడ్వాయి : నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్న వడ్డెర సంఘం నాయకులు

ఏటూరునాగారం: మండలంలోని కొండాయిలో 220 వరద బాధిత కుటుంబాలకు సోమవారం సేవ్ ద లైఫ్ ఆర్గనైజేషన్ ఘన్‌పూర్ ఆధ్వర్యంలో చేయూతనిచ్చారు. వరద బాధిత కుటుంబాలకు బట్టలు, బియ్యం, బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆర్గనైజేషన్ అధ్యక్షుడు రౌతు రాజు మాట్లాడుతూ ఉద్యోగులు, ఉపాధ్యాయుల సహకారంతో తోచిన సాయం అందించామన్నారు. భూపాలపల్లి జిల్లా మోరంచపల్లిలోని 600 వరద బాధిత కుటుంబాలకు, లక్ష్మీదేవిపేట, బూర్గంపేటలో 40 కుటుంబాలకు బియ్యం, సరుకులు, బట్టల అందించామన్నారు. ఆర్గనైజేషన్ ప్రధానకార్యదర్శి పల్లె కిరణ్, రావుల సురేష్, వెంకటేష్, బొళ్ల శ్రీకాంత్, దేవేందర్, సిద్దు, తాళ్లపెల్లి గోవర్ధన్, సాయి, రాకేష్, నాగరాజు, శివ, హర్ష, ప్రదీప్ పాల్గొన్నారు.

ఎస్ఎస్ తాడ్వాయి : మండలంలోని మేడారం జంపన్నవాగు వరద ఉధృతి కారణంగా భారీగా నష్టపోయిన వడ్డెర వ్యాపారులకు హైదరాబాద్‌కు చెందిన వడ్డెర సంఘం సభ్యులు సోమవారం నిత్యావసర సరుకులు అందించారు. వరదలకు సర్వం కోల్పోయారన్న విషయం తెలుసుకున్న హైదరాబాద్‌కు చెందిన ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు అల్లకుంట రమేష్ ఆధ్వర్యంలో 30 మంది బాధిత కుటుంబాలకు 25 కేజీల బియ్యం, నిత్యావసర సరుకులు అందించారు. గండికోట సాంబారావు, పల్లపు మహేందర్, ప్రసాద్, సాగర్, అల్లకుంట చిన్న, జంపయ్య, సంపత్, సారయ్య, వడ్డెర కులస్తులు పాల్గొన్నారు.



ములుగు రూరల్ : నిత్యావసర సరుకలు అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

ములుగు రూరల్: ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా గోవిందరావుపేట మండలంలో సర్వం కోల్పోయిన బాధిత కుటుంబాలకు సోమవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు చేయూతనిచ్చారు. ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సీతారాంనాయక్ నిత్యావసర సరుకులు అందించారు. వరదల కారణంగా ఇళ్లు ధ్వంసమైన కుటుంబాలకు ప్రభుత్వం డబుల్ బెడ్రూం మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు చింత క్రాంతి, అప్పయ్య, బాలరాజు, సాంబయ్య, నాగేశ్వర్‌రావు, రాజు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ దేవతలకు మొక్కులు



పూజలు నిర్వహిస్తున్న మహిళలు

మంగపేట: మండలంలోని మొట్లగూడెంలో ఆదివాసీ గిరిజనులు అధిక శ్రావణమాసాన్ని పురస్కరించుకుని సోమవారం గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు కుటుంబ సమేతంగా అత్యంత భక్తి శ్రద్ధలతో ఆదివాసీ గిరిజన సాంప్రదాయబద్ధంగా డప్పు చప్పుళ్ళతో గ్రామంలోని ముత్యాలమ్మ, పోషమ్మ, బొడ్రాయికి ప్రత్యేక పూజలు చేశారు. వర్షాలు సమృద్ధిగా కురువాలని, పాడి, పంటలు బాగుండాలని, ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటూ కోళ్ళు, మేకలను నైవేద్యంగా సమర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కోరెం నర్సింహులు, దాట్ల నర్సింహారావు, సూర్యనారాయణ, నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

అపూర్వకు డాక్టర్ పట్టా



డాక్టర్ పట్టా అందుకుంటున్న దాగం అపూర్వ

వాజేడు: మండలంలోని ధర్మవరం గ్రామానికి చెందిన దాగం అపూర్వ డాక్టర్ పట్టా పొందారు. ఆదిలాబాద్ జిల్లాలోని రాజీవ్‌గాంధీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్‌సైన్స్ కళాశాలలో ఆదివారం 10వ గ్రాడ్యుయేషన్ షర్మ్ సందర్భంగా డాక్టర్ పట్టాను అందజేశారు. గ్రామానికి చెందిన దాగం ఆదినారాయణ– లతితకుమార్ కూతురు అపూర్వ చిన్నప్పటి నుంచి చదువులో రాణిస్తుంది. దీంతో తల్లిదండ్రులు డాక్టర్ చదివించాలని భావించారు. వారి ఆకాంక్షను నెరవేర్చేందుకు అపూర్వ చదువులో రాణించి రాజీవ్ గాంధీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ ప్రభుత్వ కళాశాలలో 2017 నుంచి చదివి డాక్టర్ పట్టాను పొందింది. ఈ పట్టాను రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్, రిమ్స్ ప్రిన్స్‌పాల్ విద్యా విలన్స్, సూపరిండెంట్ అశోక్, సూపరిండెంట్ ఎల్రిస్ అంబాని ప్రధానం చేశారు.

చేయిచేయి కలిపారు.. అండగా నిలిచారు



ఆర్థిక సాయం అందజేస్తున్న గ్రామస్తులు

కన్నాయిగూడెం: గ్రామానికి చెందిన ఓ నిరుపేద వ్యక్తి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆర్థికంగా ఆదుకోవాలని సోషల్ మీడియా ద్వారా వేడుకోగా గ్రామస్తులతో పాటు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన దాతలు అండగా నిలిచారు. ఏకంగా రూ. 50వేలు పోగుచేసి బాధితుడి కుమారుడికి అప్పగించారు. మండలంలోని ముప్పనపల్లి గ్రామానికి చెందిన తిప్పనపల్లి సమ్మయ్య గత నాలుగు రోజుల క్రితం ఓ ప్రమాదంలో కాలు విరిగింది. అతని తల్లికి సైతం కాలు విరిగిపోవడంతో ఇరువురు వరంగల్‌లోని ఓ ప్రవేట్ ఆస్పత్రిలో వైద్యం పొందుతున్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన సమ్మయ్య ఆర్థికంగా ఆదుకోవాలని సోషల్ మీడియాలో పోస్టు చేశారు. సమ్మయ్య పరిస్థితిని చూసిన ముప్పనపల్లి గ్రామస్తులతో పాటు మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు స్పందించారు. చేయిచేయి కలిపి రూ. 50వేలు పోగుచేశారు. బాధితుడి కుమారుడు మహేందర్‌కు పోగుచేసిన నగదును అందించారు. సాయం అందించిన వారిలో అబ్బు సతీష్, వనపర్తి రామయ్య, చింతకుంట్ల వెంకటయ్య, సీధరి సుమన్, ఎండీ మునీర్, దాసరి నర్సింహారావు, చిట్టెం శ్రీనువాస్, తిప్పనపల్లి విజయ్, ప్రవీణ్, కిరణ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నేటినుంచి సామాజిక తనిఖీ..



రికార్డులను పరిశీలిస్తున్న ఆడిట్ బృందం

మంగపేట: మండలంలో జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో భాగంగా చేపట్టిన వివిధ రకాల పనులపై సామాజిక తనిఖీ బృందం సభ్యులు మంగళవారం నుంచి క్షేత్రస్థాయిలో తనిఖీలు ప్రారంభించనున్నారు. ఈ మేరకు మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. 2021 జులై 01 నుంచి 2023 మార్చి 03 వరకు మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం ద్వారా రూ. 09 కోట్ల నిధుల వ్యయంతో చేపట్టిన కందకాలు, చెరువులపూడికతీత, అవెన్యూ ప్లాంటేషన్, మల్టీలేయర్ మొక్కలు నాటడం, రైతుకల్లాల నిర్మాణం తదితర పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించనున్నట్లు ఎస్ఆర్‌పీ వాడపల్లి సుధాకర్ తెలిపారు. మండలంలో 12 మంది డీఆర్‌పీల ఆధ్వర్యంలో 20 మంది సభ్యులు ఉపాధిహామీ పథకం ద్వారా చేపట్టిన పనులను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తారని అన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పనులు జరిగాయా లేదా, పనులు చేసిన కూలీలకు డబ్బుల చెల్లింపు, పనులు చేయని వారు డబ్బులు పొందినా ఇతర పూర్తి సమాచారాన్ని సేకరించనున్నట్లు తెలిపారు. ఉపాధిహామీ పనుల్లో అవినీతి, అక్రమాలు జరిగినా, పనులకు రానివారి పేర్లతో మస్టర్లు వేసి డబ్బులు కాజేసినా వారిని గుర్తిస్తామని అన్నారు. ఏదైనా గ్రామంలో అక్రమాలు జరిగినా, పనులకు రానివారి పేర్లతో డబ్బులు తీసుకున్నా, కూలీ పనిచేసినా డబ్బులు రానివారు ఎవరైనా ఉన్నా వారి సమాచారం ఆయా గ్రామాల్లోని సోషల్ ఆడిట్ బృందాలకు రాతపూర్వంగా ఇవ్వాలని సూచించారు. అక్రమాలను వెలికితీసేందుకే సోషల్ ఆడిట్ నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి

మల్హర్: ప్రతీ విద్యార్థి చక్కగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలి బీఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గ ఇన్‌చార్జ్, పెద్దపల్లి జెడ్పీచైర్మన్ పుట్ట మధు ఆకాంక్షించారు. మండలంలోని తాడిచర్ల జిల్లా పరిషత్ పాఠశాలలో పుట్ట లింగమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సోమవారం ఉచిత బస్‌పాస్‌లను పంపిణీ చేశారు. అనంతరం మధు మాట్లాడుతూ.. విద్యార్థులు సోషల్ మీడియాకు దూరంగా ఉండి భవిష్యత్‌కు సంబంధించిన అంశాలపై దృష్టిసారించాలని చెప్పారు. ఇంటర్‌నెట్ వాడకాన్ని తగ్గించాలి, కేవలం మంచికోసమే ఇంటర్‌నెట్‌ను వాడాలని సూచించారు. పేదింటి బిడ్డల కోసం నిరంతరం ఆలచోన చేస్తున్నామని, తల్లిదండ్రులకు పిల్లల చదువులు భారం కావద్దని పలు కార్యాక్రమాలకు శ్రీకారం చుట్టామన్నారు. కళాశాలలో చదువుకునే విద్యార్థులు ఆకలితో ఉండకూడదని భావించి పుట్ట లింగమ్మ ట్రస్ట్ ద్వారా మధ్యాహ్న భోజనం అందించామని తెలిపారు. ఆర్థిక స్థోమత లేని విదార్థులకు స్టడీ మెటీరియల్స్ అందించి చేయూతనిచ్చామని వెల్లడించారు. రాష్ట్రంలో 80శాతం ఉన్న బీసీ, ఎస్టీ, మైనార్టీ వర్గాల బాగు కోసం సీఎం కేసీఆర్ ఎంతో గొప్పగా ఆలచోన చేస్తున్నారో ఆదే రీతీలా నియోజ కవర్గంలోని అన్ని వర్గాల బాగుకోసం ప్రయత్నం చేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కుంభం రాఘవరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ మల్క ప్రకా ష్‌రావు, రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు గోనె శ్రీనివాసరావు, మండల యూత్ అధ్యక్షుడు జాగరి హరీష్, మండల నాయకులు వాల యాదగిరిరావు, బత్తుల తిరుపతి, తాడిచర్ల సర్పంచ్ సత్తయ్య. కాళేశ్వర దేవస్థాన డైరెక్టర్ బండి రాజయ్య, రాజేశ్వర్‌రావు, మల్లేష్, సదానందం, రవి, మధుసూదన్‌రావు, సుమన్, రాజు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి



వెంకటాపురం(ఎం)లో వైద్య శిబిరం నిర్వహిస్తున్న డాక్టర్ శ్రీకాంత్



వెంకటాపురం(కె): వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యాధికారి, సిబ్బంది

వెంకటాపురం(ఎం): వర్షాకాలం దృష్ట్యా ప్రజలు సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని స్థానిక పీహెచ్‌సీ డాక్టర్ శ్రీకాంత్ అన్నారు. మండలంలోని నల్లగుంటలో సోమవారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. 92 మందిని పరీక్షించి మందులు పంపణీ చేశారు. 18 మందికి మలేరియా, టైఫాయిడ్, డెంగీ, షుగర్ పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇంటి చుట్టు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని అన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచించారు. నీరు నిల్వ ఉండడం ద్వారా దోమలు, ఈగలు వ్యాప్తిచెంది సీజనల్ వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉంటుందన్నారు. ఫంగల్ ఇన్ఫెక్షన్ల నివారణ కోసం కాచివడబోసిన నీటినే తాగాలన్నారు. అనారోగ్యం బారిన పడితే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వెద్యులను సంప్రదించాలని కోరారు. అలాగే బీటీ వ్యాధిగ్రస్తులకు న్యూట్రిషన్ ఫుడ్ అందించారు. డాక్టర్ అనిత, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సదానందం, పీహెచ్ఎన్ శోభ, హెచ్‌వీ పుష్పకుమారి, ఏఎన్ఎం అనురాధ, ఆశ కార్యకర్తలు రాణి, సంధ్య, లలిత తదితరులు పాల్గొన్నారు.

వెంకటాపురం(కె): మండలంలోని ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎదిర వైద్యాధికారి భవ్యశ్రీ అన్నారు. మండలంలోని ఆలుబాక పల్లెదవాఖానలో సోమవారం ఆరోగ్య మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు సీజనల్ వ్యాధులు, వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, తల్లిపాల వలన కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. అనంతరం గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ ప్రతి నెల 14 వ తేదీన పల్లెదవాఖానలో ఆరోగ్య మేళా కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. సీజనల్ వ్యాధుల భారీన పడకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కొనసాగుతున్న దరఖాస్తుల పరిశీలన



మంగపేట : దరఖాస్తులు పరిశీలిస్తున్న అధికారులు



వాజేడు: సర్వే చేస్తున్న అధికారులు

మంగపేట: గృహలక్ష్మి పథకం మంజూరు కోసం లబ్ధిదారుల నుంచి స్వీకరించిన దరఖాస్తులను అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన చేస్తున్నారు. మండలంలోని 25 గ్రామ పంచాయతీల పరిధిలోని 3431 మంది లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోగా అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు అధికారులు ప్రతిఒక్క లబ్ధిదారుడి ఇంటికెళ్లి వారి స్థితిగతులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి నివేదిక తయారు చేస్తున్నారు. దరఖాస్తులను పరిశీలించేందుకు 08 టీంలుగా ఏర్పడి పరిశీలిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీధర్, డిప్యుటీ తహసీల్దార్ మల్లేశ్వర్‌రావు, ఎంపీఓ శ్రీనివాస్, ఆర్ఐ కుమారస్వామి, సూపరిండెంట్ ఆలేటి సుదర్శన్, జూనియర్ అసిస్టెంట్ నందకిశోర్ పాల్గొన్నారు.

వాజేడు: గృహలక్ష్మి పథకానికి అర్హులైన లబ్ధిదారులను గుర్తించేందుకు అధికారులు చేపట్టిన సర్వే సోమవారం కొనసాగుతోంది. రెవెన్యూ అధికారులు గ్రామ పంచాయతీల సిబ్బందితో కలిసి దరఖాస్తుల ఆధారంగా ఇంటింటికీ వెళ్లి సర్వే నిర్వహిస్తున్నారు. లబ్ధిదారుల స్థితిగతులు, ఇతర సమాచారాన్ని సేకరించారు. సేకరించిన పూర్తి నివేదికను ఉన్నతాధికారులకు సమర్పించనున్నారు. రెవెన్యూ అధికారులు, గ్రామపంచాయతీ సిబ్బంది, ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రక్తదానం మరొకరికి ప్రాణ దానం



బుట్టాయిగూడెంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో రక్తదానం చేస్తున్న యువకులు

కన్నాయిగూడెం: రక్తదానం మరొకరికి ప్రాణ దానమని ఎస్సై సురేష్ అన్నారు. మండలంలోని బుట్టాయిగూడెం గ్రామ పంచాయతీ కార్యాలయంలో చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి యువకులు తరలివచ్చి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఎస్సై ముఖ్య అతిథిగా హాజరై రక్తదానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రక్తదానం చేయడంతో ఆపదలో ఉన్న మరొకరి ప్రాణం నిలుస్తుందన్నారు. రక్తం దానం చేసేందుకు యువకులు ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పద్మ, సేవ సంస్థ జిల్లా అధ్యక్షుడు ప్రకాశ్‌సాయి, బుద్దె సందీప్, కావిరి చిన్నికృష్ణ, అశోక్, ప్రశాంత్, సత్యం, మెడికల్ ఆఫీసర్ మూనిక, మురళి, మల్లికాంబతో పాటు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రెండో ఏఎన్‌ఎంలను రెగ్యులరైజ్ చేయాలి



వినతిపత్రం అందజేస్తున్న ఏఎన్‌ఎంలు

వెంకటాపురం(కె): తమను రెగ్యులర్ చేయాలని కోరుతూ మండలంలోని రెండో ఏఎన్‌ఎంలు ఇన్‌చార్జ్ తహసీల్దార్ మహేందర్‌కు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సెకండ్ ఏఎన్‌ఎంల సంఘం మండల అధ్యక్షురాలు వీరలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్రంలోని రెండో ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 15 రోజుల ముందు నోటీసులు ఇచ్చిన ప్రభుత్వం స్పందించలేదని, ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించాలని, లేని పక్షంలో బుధవారం ఉంచి సమ్మె బాట పట్టనున్నట్లు వెల్లడించారు. పార్వతి, లక్ష్మి, వెంకటరమణ, సరస్వతి, విమల, జయలక్ష్మి తదితరులు ఉన్నారు.